# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 305 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.25.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## జగన్ ఆందోళనచంద్రబాబు చిరునవ్వు



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి24

ఏ పి ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటూ ఏపీ శాసనసభలో వైసీపీ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. ఈ సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిరునవ్వులు చిందిస్తూ కూర్చున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. ఈ సమయంలోనే చంద్రబాబు నవ్వడం ఆసక్తి రేకెత్తించింది. గత శాసనసభలో జరిగిన ఘటనలను టీడీపీ నేతలు గుర్తు చేసుకుంటున్నారు.

## మంచిర్యాల కాంగ్రెస్ సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ప్రసంగం

మంచిర్యాల నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24

నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు నిరుద్యోగ సమస్య పరిష్కారంలో అగ్రభాగాన నిలుస్తున్నారు నిరుద్యోగ యువకుల ఆపద్బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ కుముక్కయ్యాయి ప్రజా సంక్షేమానికి కట్టుబడి పాలన పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తున్నారు బిజెపి 11 సంవత్సరాల్లో మీ గ్రామాల్లో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చింది? కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది త్వరలో 14 వేలకు పైగా అంగన్వాడీ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నాం వివిధ శాఖల్లో ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాలను చేపట్టబోతున్నాం బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వదు.. ఉపాధి మార్గాలు చూపదు బిజెపికి తెలిసిందల్లా విద్వేషాలు రెచ్చగొట్టడమే ప్రజల భావోద్వేగాలతో రాజకీయాలు చేసి బీజేపీ నేతలు పదవులు పొందుతారు ఇచ్చిన మాట ప్రకారము 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాము 21 వేల కోట్ల రుణమాఫీ చేసాము మీరు ఆడబిడ్డలకు 1200 రూపాయలకు గ్యాస్ ఇస్తుంటే..ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు 500 గ్యాస్ ఇస్తున్నాం అభాగ్యులకు 11 ఏండ్లుగా నయాపైసా పెన్షన్ పెంచలేదు బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్థిక



చేయూత అందించడంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వము ఘోరంగా విఫలం అయింది మాటలతో మోసం చేయడమే బిజెపి నైజం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టండి ఇంకా నాలుగు సంవత్సరాల గడువు ఉంది.. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అమలు చేస్థాం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువత, ఉద్యోగ, మేధావులు ఆలోచించాలి విద్యావేత్త నరేందర్ రెడ్డి నీ కాంగ్రెస్ బలపరిచింది నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి మీ ఓటు ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## జిల్లా కోర్టు నోటీ సుల పై హైకోర్టుకు వెళ్లిన కెసిఆర్ హరీష్ రావు




హైద్రా భాద్ నివాస్ న్యూస్ పిబ్రవరి 24

మేడిగడ్డ బ్యారేజీ కుంగినహైయ్యి అన్ వ్యవహారంలో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ మేడిగడ్డ కుంగిన వ్యవహారంలో కేసీఆర్, హరీశ్ రావుకు జిల్లా కోర్టు నోటీసులు జిల్లా కోర్టు నోటీసులపై హైకోర్టుకు వెళ్లిన కేసీఆర్, హరీశ్ రావు ఇరువైపుల వాదనలు పూర్తి కావడంతో తీర్పు రిజర్వ్ మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషన్‌పై ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని విచారణకు స్వీకరిస్తూ జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసింది. జిల్లా కోర్టు నోటీసులపై కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టును ఆశ్రయించారు. ఇటీవల పిటిషన్‌దారు రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. ఫిర్యాదుదారు మృతి చెందితే పిటిషన్‌కు విచారణార్హత ఏ విధంగా ఉంటుందని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా పిటిషన్‌ను విచారించవచ్చని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ క్రమంలో, ఇరువైపుల వాదనలను విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.

## కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెల రూ.600 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నాం రేవంత్ రెడ్డి

### కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24

ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తారీఖున వేతనాలు ఇవ్వలేదని విమర్శ పదేళ్లలో కేసీఆర్ నోటిఫికేషన్లు ఇవ్వలేదని విమర్శ మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని, వారు చేసిన అప్పులకు ప్రతి నెల రూ.600 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్‌లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ తన పదేళ్ల కాలంలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తారీఖున వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. పదేళ్ల పాటు తెలంగాణ ప్రజలకు ఏమీ చేయని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమను తప్పుబట్టడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఏడాదిలోనే తాము ఏమీ చేయలేదని చెప్పడమేమిటని ప్రశ్నించారు. పదేళ్ల పాటు కేసీఆర్ నోటిఫికేషన్లు ఇవ్వలేదని, ఇచ్చిన తమపై కేసులు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చిందని ఆయన వెల్లడించారు. 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. ఉద్యోగులు పదవీ విరమణ చేస్తే వారికి ఎలాంటి ప్రయోజనాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకువెళ్లారని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించలేదని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని పూర్తిచేశామని ఆయన తెలిపారు.




రాహుల్ గాంధీ ఆశయ సాధన మేరకు తమ ప్రభుత్వం కులగణన చేపట్టిందని ఆయన అన్నారు. దేశంలో ఎవరూ చేయలేని సాహసం తాము చేశామని ఆయన అన్నారు. వందేళ్లుగా జరగని కులగణనను తాము సమర్థవంతంగా నిర్వహించామని అన్నారు. ప్రజలు తిరస్కరించినప్పటికీ కేసీఆర్‌లో మార్పు రాలేదని విమర్శించారు. కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పును ఇచ్చారని పేర్కొన్నారు. ఫామ్ హౌస్‌లో విశ్రాంతి తీసుకోమని చెప్పారని వ్యాఖ్యానించారు. కానీ కేసీఆర్ మాత్రం ఫామ్ హౌస్‌లో కూర్చొని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరును కూడా మార్చుకున్నారని విమర్శించారు. ఏడాది కాలంలో తాము ఎన్నో చేశామని, వాటిని నెరవేర్చామని భావిస్తేనే తమకు ఓటు వేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

## మహా కుంభమేళ పై అసత్య ప్రచారంకేసులు నమోదు



ప్రయోగరాజ్/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24

యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే కొన్ని సామాజిక మాధ్యమాలు కుంభమేళా నీటిలో ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఉందని తప్పుడు వార్తలు సృష్టించాయి. దీంతో సీరియస్ అయిన యూపీ గవర్నమెంట్ 140 సామాజిక మాధ్యమ ఖాతాలపై కేసులు నమోదు చేసినట్లు యూపీ డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు. ఇక ఫిబ్రవరి 26న మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

## వైసీపీ శాంతి భద్రతలకు భంగం కలిగించే కుట్ర చేస్తుందిఎం. మంత్రి రామ్మోహన్ నాయుడు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 50 సంవత్సరాలు వెనక్కు వెళ్లిపోయిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. జగన్ అహంకారం లెక్కలేనితనం కారణంగానే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని.. అయినా ఆ పార్టీ ధోరణిలో ఇంకా మార్పు రావటం లేదని అన్నారు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ(వైఎస్ ఆర్ సీపీ ) నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శలు చేశారు. వైసీపీని ప్రజలు మర్చిపోయారు కాబట్టే ఏదో ఒక హంగామా చేస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై వైసీపీ పోరాటం చేయటం లేదని అన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హెూదా రాలేదని, జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇవ్వలేదని పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేశారని ధ్వజమెత్తారు. ప్రజలుకూటమి ప్రభుత్వ కార్యక్రమాలను స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పెద్దఎత్తున జరుగుతుందని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం , వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికు ఎన్నికల కోడ్ తెలియదా అని ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతల సమస్య సృష్టించడానికి వైసీపీ కుట్ర పన్నిందని.. ఆ పార్టీ కుట్రలను సాగనివ్వమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరించారు.

## ఎవరూ ఆందోళన పడొద్దు నేను బాగానే ఉన్నాను

### కారు ప్రమాద వార్తలపై ఎంపీ డీకే.అరుణ క్లారిటీ



నివాస్ న్యూస్ ప్రతినిధి.ఎల్లారెడ్డి లో ఎన్నికల ప్రచారం ముగించుకుని వస్తున్న సమయంలో హైవే మీద మాసాయిపేట దగ్గర ముందుగా వెళ్తున్న కారు సడన్ గా మా కాన్వాయ్ లోకి వచ్చిన ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో వెనుక ఉన్న మా కారు ముందు కారును ఢీ కొట్టడం జరిగింది ఈ ఘటనలో ముందున్న కారులోని వాళ్లకు గాని.. మాకు గాని ఎలాంటి ప్రమాదం జరగలేదు కార్యకర్తలు, ఎవరు ఆందోళన పడొద్దు తప్పుడు వదంతులు నమ్మవద్దు ఈశ్వర్ బాల కిష్టాపూర్ బిజెపి గ్రామ అధ్యక్షుడు

## తెలంగాణలో మూడు రోజులు పాటు వైన్ షాపులు, బంద్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24 తెలంగాణలోని మందు బాబులకు బాధాకరమైన విషయం ఏమిటంటే?మూడు రోజులు పాటు వైన్ షాపులు, బార్లు మూతప డనున్నాయి. ఈనెల 25వ తేదీ సాయంత్రం 4గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 4గంటల వరకు మద్యం షాపులు క్లోజ్ కానున్నాయి. మెదక్ - నిజామాబాద్ - అదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలతోపాటు నల్గొండ - ఖమ్మం - వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న జరగనున్నా యి. ఈ నేపథ్యంలో పోలింగ్ జరిగే ఉమ్మడి ఏడు జిల్లాల పరిధిలోని ప్రాంతాల్లో మద్యం దుకాణాలు, కల్లు కంపౌండ్ లు, బార్ అండ్ రెస్టారెంట్లు కూడా క్లోజ్ కానున్నాయి. అయితే, హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో మినహా మిగిలిన ప్రాంతాల్లో యథా విధిగా మద్యం




షాపులు తెరుచుకుంటాయి.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యం లో కొల్లూరు, ఆర్సీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మూడ్రోజులు పాటు మద్యం దుకాణాలు మూసివేస్తు న్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయాలు చేసినా, మద్యం సరఫరా చేసినా చట్టరిత్యా కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని కొన్ని పోలీస్ స్టేషన్లు రాచ కొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. మార్చి3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చేరు: ఫిబ్రవరి 24 (నివాస న్యూస్ ప్రతినిధి)**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి వివాహం సందర్భంగా స్వామి వారి ఆలయంలో తొలి వివాహ పత్రికను అందించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తిరుపతి వెంకన్న ఆశీస్సులతో పటాన్చెరు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ ఎంపీటీసీ కొల్కురి రామచంద్రా రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ గెలుపు సబ్బండ వర్గాల గెలుపు

### బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నివాస్ న్యూస్ నర్సంపేట/నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి నీలం సుధాకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మండల పరిధిలోని హైస్కూల్లలో ప్రచారం నిర్వహించిన అనంతరం నల్లబెల్లి మండల కేంద్రంలోని కారుణ్యజ్యోతి హైస్కూల్ ఆవరణలో ఉపాద్యాయులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నల్లబెల్లి మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూల్లలోని ఉపాద్యాయులను కలిసి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలు బలపర్చిన సబ్బండ వర్గాల అభ్యర్థి ఎస్ సుందర్ రాజ్ యాదవ్ గెలుపు బడుగు బలహీన వర్గాల గెలుపు అని అన్నారు. కావున బడుగు బలహీన వర్గాలకు చెందిన ఉపాద్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు 19వ నెంబర్ లో వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి సబ్బండ వర్గాల సత్తా చాటాలని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి నీల సుధాకర్ ముదిరాజ్, నల్లబెల్లి మండల నాయకులు తంగెళ్ళ భాస్కర్, కందుగుల కుమారస్వామి, రాజా సాహేబ్, బాబు లతోపాటు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో మెదక్-నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల సన్నాహక సమావేశం

### -పట్టభద్రుల హక్కుల కోసం డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం -మెట్టు సాయి కుమార్, కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు: ఫిబ్రవరి 24 (నివాస న్యూస్ ప్రతినిధి)**

మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మద్దతుగా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు రామచంద్రాపురం సితార గ్రాండ్ హెూటల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ గారు, తెలంగాణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి , యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శివాంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తోంది. పట్టభద్రుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వమే సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తోంది. అందుకే పట్టభద్రుల మెరుగైన భవిష్యత్తు కోసం, వారి హక్కులను కాపాడేందుకు, ఉత్తమ నాయకత్వాన్ని అందించేందుకు డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించుకోవడం అవసరం. ప్రతి పట్టభద్రుడు ఈ ఎన్నికలో ఓటు హక్కును వినియోగించుకుని, కాంగ్రెస్ అభ్యర్థిని విజయపథంలో నిలపాలని కోరారు.

## టీ డి పి సభ్యత్వ నమోదు చేసిన వారిని ఘనంగా సత్కరించిన పట్టణ టిడిపి అడ్-హాక్ కమిటీ నర్సింగరావు, వేముల పెల్లి సూర్య ప్రకాష్ రావు....

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాద్ పార్లమెంటు కన్వీనర్ కొండపెల్లి రాంచందర్ రావు...



నివాస్ న్యూస్ నర్సంపేట/ నర్సంపేట పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నర్సంపేట నియోజకవర్గ అడ-హాక కమిటీ మెంబర్ అడుప నర్సింగ రావు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా నర్సింగ రావు మాట్లాడుతూ గత లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగుదేశం అధికారం లో ఉన్న సమయం లో నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి రోడ్లు, సబ్ స్టేషన్ లు ఉన్నత విద్య కోసం స్కూల్ బిల్డింగ్స్, కాలేజీ లు గ్రామ గ్రామ న వాటర్ ట్యాంక్ లు ఐటీ రంగం లో ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన మహా నీయుడు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్ కొండపెల్లి రాం చందర్ రావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో పోటీ చేయటానికి మన పార్టీ సిద్ధం గా ఉందని మెజారిటీ స్థానాలు మనం సాధించే విధంగా గా నాయకులు, కార్యకర్త లు పని చేసారు. ఈ కార్యక్రమంలో కొత్త సురేష్, కొక్కు జంపయ్య,అల్లాడి వెంకటనారాయణ, నాయిని కుమారస్వామి, కోదాటి దేవేంద్రరావు,కుమార్,మండల సదానందం, ఎండి జానీ మియా, తోట వెంకన్న, అనుప్రకాన్, ఎండి బషీర్, కొలిపాక పర్వతాలు, మడిపల్లి కుమార్, దామెర తిరుపతి, శ్రీనివాస చారి తదితరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు...

## కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించాలి. జిల్లా కలెక్టర్ గౌతం



**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

మేడ్చల్ జిల్లా: సోమవారం కూకట్ పల్లి మండలంలోని ఎల్లమ్మబండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భగా కలెక్టరు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి తరువాత ఏ కోర్సు తీసుకోవాలి అనే అంశం పై క్షుణ్ణంగా అర్థమయ్యేలా దిశ నిర్దేశం చేయాలని అన్ని పాఠశాలలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు మంచి కోర్సులను ఎంచుకొని మంచి భవిష్యత్తులు ఏర్పాటు చేసుకునేలా చూడాలని కలెక్టరు తెలిపారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు తెలిపారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు విద్యకై అవసరమైన సలహాలను కలెక్టరు విద్యార్థులకు వివరించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. సిలబస్ పూర్తైందా అని, రివిజన్ ఎలా జరుగుతుందని, స్కూల్లో వసతులు ఏలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ప్రత్యేకమైన టూల్ ద్వారా విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ల్యాబును కలెక్టరు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్యాంప్రకాష్, తహాసీల్దారు స్వామి, డిఈఓ విజయ కుమారి, పాఠశాల హెడ్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారు

## విద్యాబోధనలో సాంకేతిక విప్లవం. ఏఐ.కాంప్లెక్స్ : ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్



నివాస్ న్యూస్ ప్రకృతి నారాయణపేట జిల్లా మక్తల్. నియోజకవర్గం. కృష్ణా మండలం ముడుమాల్ గ్రామం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కృత్రిమ మేధ(ఏఐ) ద్వారా విద్యాబోధన కార్యక్రమంలో భాగంగా పైలట్ ప్రాజెక్ట్ లో సెలక్ట్ అయిన ప్రాథమిక పాఠశాల ముడుమాల యందు ఏఐ ల్యాబ్ ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గణేశ్ సింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ హన్మన్న ప్రారంభించనైనది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో చదివే విద్యార్థులకు సాంకేతికతను దగ్గర చేస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ ద్వారా విద్యాబోధనలో చదువులో వెనుకబడిన విద్యార్థులంతా ప్రతి రోజూ బడి హాజరై చక్కగా కృత్రిమ మేధ సహకారంతో సామర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, హైస్కూల్ ఉపాధ్యాయులు బి శ్రీనివాస్,జి రమేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ నిజగుణ శివయోగి, సర్వీస్ పర్సన్స్ సోఫీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు కాంగ్రెస్ వైపే

-ఏడాదిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు
-ప్రైవేట్ రంగంలో వేల మందికి ఉపాధి కల్పన
-యువతకు నైపుణ్యాల కల్పనకు స్కిల్ యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు
-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ కు పట్టం కట్టండి
-కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి : నీలం మధు ముదిరాజ్..





పటాన్ చేరు: ఫిబ్రవరి 24 (నివాస్ న్యూస్ ప్రతినిధి) ప్రతిక్షణం నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒక ఏడాదిలోనే 56వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపే పట్టబద్రులు ఉన్నారని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్చెరు నియోజకవర్గంలోని అశోక్ నగర్ సితార గ్రాండ్ లో పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గారితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు, మెట్టు సాయి, కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గత పది ఏళ్లలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన నిరుద్యోగులకు పెద్దపీటవేస్తూ అధికారం చేపట్టిన ఏడాదిలోనే 56వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు భరోసా గా నిలబడుతూ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలతో పాటు ఉపాధి కల్పన మార్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్న విషయాన్ని నిరుద్యోగులు గమనించాలన్నారు. గత నెలలో దావోస్ వేదికగా జరిగిన అంతర్జాతీయ సదస్సులో తెలంగాణకు రూ. ఒక లక్ష అరవై అయిదు వేల కోట్ల పెట్టుబడులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుందన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు మెరుగైన వృత్తి నైపుణ్యాలను కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పి అత్యుత్తమ ప్రమాణాలతో వివిధ రంగాలలో శిక్షణ అందిస్తుందన్నారు. దానికి తోడు విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పొందేలా ప్రతి నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పి అత్యుత్తమ విద్యను అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. తెలంగాణలోని పట్టబద్రులు చైతన్యవంతులని తమకు అన్ని విధాల న్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి సేవలను వారు అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంకుంట అంక్షారెడ్డి , ప్రధాన కార్యదర్శులు రఘురాం శివాంత్ రెడ్డి, షామిలి, పట్టభద్రులు,పటాన్చెరు నియోజకవర్గ మున్సిపల్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పై బీరప్ప,మల్లన్న,స్వాముల ఆశీస్సులు ఉండాలి -నీలం మధు ముదిరాజ్





పటాన్ చేరు: ఫిబ్రవరి 24 (నివాస్ న్యూస్ ప్రతినిధి) తెల్లాపూర్ మున్సిపాలిటీ ముత్తంగి గ్రామంలో జరుగుతున్న బీరప్ప స్వామి, మల్లికార్జున స్వామి ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప, మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ బీరప్ప, మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు పుల్ల కృష్ణ, చిల్వేరి శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు అశోక్, సంజీవ్, దానయ్య, సందీప్ యాదవ్, ప్రవీణ్, కృష్ణ చారి,మల్లేష్,రాజు,కాలి,శంకర్, ప్రవీణ్, దత్తు, నందు, గ్రామ పెద్దలు,ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అరికట్టాలి

### ప్రభుత్వ అసైన్డ్ భూముల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం పూనుకోవాలి



నివాస్ న్యూస్ నర్సంపేట/ ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఆర్డీవో తహసిల్దార్లకు మెమోరాండం ప్రభుత్వ అసైన్డ్ భూములను దొడ్డి దారిన ఆక్రమించి ప్రభుత్వ నిబంధనలను అధిక్రమించి పేద మధ్యతరగతి ప్రజలను నమ్మించి అమ్మకాలకు కొనుగోళ్లకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ అసైన్డ్ భూములను రక్షించేందుకు ప్రభుత్వ యంత్రాంగం పూనుకోవాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు కన్నం వెంకన్న గుండెబోయిన చంద్రయ్య వంగల రాగసుధ డిమాండ్ చేశారు. లేకపోతే ఎర్రజెండా ఆధ్వర్యంలో పేదలు అట్టి భూముల రక్షణకై పోరు బాట పట్టక తప్పదని హెచ్చరించారు. ఈరోజు ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 111 లోని మాదన్నపేట రోడ్డులో గల అసైన్డ్ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా భూమి చదును చేస్తూ క్రయవిక్రయాలకు ప్రయత్నిస్తున్న స్థలాన్ని రక్షించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డిఓ, తహసిల్దార్ల వద్ద ఆందోళన చేసి మెమోరాండం ఇచ్చారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం పేదలకు సేవకులకు జీవనభృతి కోసం ప్రభుత్వ భూములను అసైన్ చేసి ఇస్తే అట్టి భూములను కొంతమంది అనర్హులు దుర్వినియోగం చేస్తూ దళారులకు క్రయవిక్రయాలకు పాల్పడుతూ ప్రభుత్వం ఆశించిన ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్నారని 1977 అసైన్డ్ యాక్ట్ ను విస్మరిస్తున్నారని ఈ క్రమంలో విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూములు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని వ్యవసాయం చేయడం కోసం ఇచ్చిన భూమిని దశాబ్దాల తరబడి బీడు బడి ఉన్న రెవిన్యూ యంత్రాంగం పట్టించుకోకపోవడం అట్టి భూములను స్వాధీన పరచుకోకపోవడం జరుగుతున్నదని రక్షించాల్సిన రెవిన్యూ యంత్రాంగమే కబ్జాదారులకు వంత పాడుతున్నట్టు కనబడుతున్నదని పేదలు నిలువ నీడ కోసం గుడిసెలు వేసుకుంటే నిర్ధాక్షిణ్యంగా తొలగించి కేసులు పెట్టే ప్రభుత్వ యంత్రాంగం అంగ అర్థ రాజకీయ అధికార బలం ఉన్నవారికి మాత్రం అండగా నిలవడం జరుగుతుందని ఇంతకంటే అప్రజస్వామికం మరొకటి లేదని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని కోరితే నాన్చివేత ధోరణి ప్రదర్శించడం అధికారులకు తగదని ఇప్పటికైనా మాదన్నపేట రోడ్డు 111 సర్వే నెంబర్లో చట్టాలను ఉల్లంఘించి ఎలాంటి అనుమతులు లేకుండా భూములను చదును చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పాల్పడుతున్న కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎర్రజెండా ఆధ్వర్యంలో అట్టి భూమిరక్షణకు పూనుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) నాయకులు భైరబోయిన నర్సయ్య, ఎండి పాషా, అస్గర్, చొప్పరి పద్మ, చింతకింది మనమ్మ, గోనెల అనిత, పెండ్యాల సరిత, మురహరి సరోజన, పద్మ, సాంబ, అరుణ, సంపూర్ణ, నాగమణి, శివ నాగరాజు, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

# తెల్లారితే కొడుకు పెళ్లి గుండెపోటుతో తండ్రి మృతి




**సిద్ధి పేట జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

తెల్లారితే కొడుకు పెళ్లి బంధువులతో ఇళ్లంతా సందడిసందడి నెలకొంది. ఇంట్లో శుభకార్యం కావడంతో కుటుంబ సభ్యులంతా పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇంతలోనే అర్ధరాత్రి పెళ్లికొడుకు తండ్రి గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. మంగళవాయిద్యాలతో కలకలలాడాల్సిన ఇళ్లు.. తండ్రి మృతితో ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది రామక్కపేట గ్రామానికి చెందిన రాగుల సత్యనారాయణ గౌడ్ పెద్దకుమారుడు శ్రీనివాస్ కు రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన భావన అనే అమ్మాయితో వివాహం కుదిరింది. ఫిబ్రవరి 23న ఉదయం దుబ్బాక లోని ఓ ఫంక్షన్ హాల్ లో వివాహం జరగాల్సి ఉంది. శ్రీనివాస్ తండ్రి సత్యనారాయణ గౌడ్ అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందడంతో ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. సత్యనారాయణ గత కొంత కాలంగా సిద్దిపేటలో నివాసం ఉ ంటున్నాడు. తన గృహంలో అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు.


# పట్టభద్రుల.ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రచారం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి వూట్కూరి తరుపున ప్రచారంలో పాల్గొన్న సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ సందర్భంగా వారు జిల్లా న్యాయస్థానంలో, ప్రైవేట్ పాఠశాలల్లో మరియు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి వూట్కూరి కి ప్రతి పట్టబద్రున్నీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి టి యు ఎఫ్ ఐ డి సి.చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి మక్తల్ నియోజకవర్గ ఆత్మకూర్ మండల ముఖ్యనాయకులు మరియు సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# పెళ్లి ఇంట్లో విషాదం....రోడ్డు ప్రమాదంలో వరుడి సోదరుడు మృతి



**జోగులాంబ గద్వాల జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

అలంపూర్పెల్లి ఇంట్లో విషాదం నెలకొంది. స్వయానా పెండ్లి కుమారుని తమ్ముడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వడ్డేపల్లి మండలం బుడమొరుసు గ్రామానికి చెందిన రాజన్నకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు జానకిరాముని వివాహం ఆదివారం బంధువుల మధ్య సంతోషంగా రంగ వైభవంగా జరిగింది. సోమవారం తెల్లవారుజామున మేనత్త, మామ రాజు – శిరీషమ్మను బైక్ పై పెండ్లి కుమారుని తమ్ముడు మురళి (19) బుడమొరుసు గ్రామం నుండి శాంతినగర్ కు తీవెళ్తుండగా బొలెరో వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మురళి అక్కడికక్కడే మృతి చెందాడు. రాజు – శిరీషమ్మలకు గాయాలు కావడంతో హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివాహంలో అందరితో గడిపిన క్షణాలు 24 గంటలు గడవక ముందే ఈ సంఘటన చోటు చేసుకోవడంతో పెండింగ్లో విషాదం నెలకొంది. అప్పటి వరకు అందరి మధ్య తిరుగుతూ.. తన అన్నయ్య పెళ్లిని సంతోషంగా జరిపి 24 గంటలు గడవక ముందే మృతి చెందడం బందువులను అందరినీ కంటతడి పెట్టించింది. మురళీ శాంతినగర్ లోని ఓ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నట్లు సమాచారం. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యుత్ ఘాతం తో పెంకుటిల్లు దగ్ధం

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట : విద్యుత్ ఘాతం తో ఓ పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైన ఘటన ఆదివారం రాత్రి మండలంలో జరిగింది. స్థానికులు,బాధితురాలి కథనం ప్రకారం మండల పరిధిలోని వినాయకపురం కాలనీ కి చెందిన ఒంటరి మహిళ దైదా భార్గవి ఇంట్లో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించి అంటుకున్నాయి.దాంతో ఇళ్లు పూర్తిగా మంటల్లో కాలి పోగా, బాధితురాలికి కట్టు బట్టలే మిగిలాయి. గమనించిన స్థానికులు,చూట్టు పక్కల వారంతా మంటలను ఆర్పారు.బాధితురాలు ఇంట్లోనే బట్టలు విక్రయించే వ్యాపారం చేస్తుంటుంది. దీంతో విక్రయించేందుకు ఇంట్లో ఉంచిన రూ.2 లక్షల విలువైన కొత్త బట్టలు, రూ.1 లక్ష నగదు, మరో రెండు లక్షల విలువైన బంగారు,వెండి ఆభరణాలు, బీరువా, వంట సామాగ్రి తో పాటు సర్వం కాలి బూడిద అయ్యాయి. దీంతో బాధితురాలికి సుమారు రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింది.

# అక్రమ కట్టడాలపై సిపిఐ బహిరంగ లేఖ.

## నోటీసులు ఇచ్చిన ఆగని కబ్జాలు.




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా ఆత్మకూరు మండలం. చోద్యం చూస్తున్న మున్సిపల్ శాఖ.చర్యలు తీసుకోకపోతే పోరాటం ఉధృతం. కె.విజయరాములు. సిపిఐ జిల్లా కార్యదర్శి. భూ కబ్జాదారుల మాఫియా మాయాజాలంలో ఆత్మకూరు మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, రోడ్లకు కూడ వదలడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు ధ్వజమెత్తారు.సోమవారం ఆత్మకూరు మున్సిపాలిటీ ఎదుట అక్రమ కట్టడాలపై సిపిఐ బహిరంగ లేఖను విడుదల చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కే. విజయరాములు మాట్లాడుతూ:-ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో అమరచింత మెయిన్ రోడ్డు పక్కన 504,505 సర్వే నంబర్లలో ప్లాట్లకు సంబంధించిన ఇరవై ఫీట్ల రోడ్డుపై ప్రముఖ రాజకీయ నేత,మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాస్ అక్రమంగా భవనం నిర్మించడానికి పిల్లర్లు నిర్మించడం చాలా బాధాకరమని అన్నారు. ఇట్టి అక్రమ కట్టడాలపై సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తే కమిషనర్ నోటీసులు జారీ చేశారని కానీ అక్రమ కట్టడాల నిర్మాణం మాత్రం ఆగడం లేదని వాపోయారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్న ప్రభుత్వాధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు లేవన్నారు. ప్రభుత్వ స్థలాలు భూములు అన్యాక్రాంతం అయితే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని ప్రభుత్వం చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం విచారకరమన్నారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్థలాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో దశలవారీగా ఆందోళన ఉ ధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీహరి, అబ్రహం, మోష, భాస్కర్, కుతుబ్, సురేష్, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ,ఆర్.ఎన్, కుమార్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి... భారీగా పడిపోతున్న మిర్చి ధరలు



**నివాస్ న్యూస్ నర్సంపేట**

మార్కెట్లో ప్రస్తుతం మిర్చి కి లభిస్తున్న ధరతో పాటు రైతులకు అదనంగా క్వీ0టాకు 10000 చెల్లించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మిర్చి రైతుల ఆవేదన పట్టదా... మిర్చి ఎగుమతుల పైన సమీక్షించాలి, రైతులకు మద్దతు ధరపైన తక్షణమే చర్యలు చెల్పట్టాలి.. బిఆర్ఎస్ పార్టీ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్కెట్లో రోజు రోజుకు భారీగా పడిపోతున్న మిర్చి ధరను చూసి రైతులు తీవ్రఆందోళనకు గురి అవుతున్నారు, మిర్చి పంటలకు వస్తున్న అనేకమైన తెగుల్లను వ్యాధులను అరికట్టడానికి రైతులు అప్పులూ చేసి పెట్టుబడీ పెట్టి పంటపండించి మార్కెట్ కి తీసుకుళ్తే రైతులకు కనీసం గిట్టుబాటు ధర కూడా లభించడం లేదు ,ఊహించని రీతిలో ధరలు పాతాళంలోకి పడిపోతున్నాయి, కొనుగోలుదారులు మార్కెట్ మాయజాలంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్న ఎలాంటి స్పందన లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను పట్టించుకోవడం లేదు రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర చెల్లిస్తామని రైతులకు అండగా ఉంటమని ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు మిర్చి రైతుల విషయంలో చేతులెత్తేసింది..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి ధరల విషయంలో ముందు చూపు లేకుండా వ్యవహరిస్తున్నాయి గత ఏడాది రైతులు పండించిన మిర్చి కోల్డ్ స్టోరేజీలో ఉన్నదని తెలిసి కూడా ఈ సంవత్సరం రైతులకు మద్దతు ధర రావడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ యొక్క నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనబడుతుంది... గత రెండు నెలలుగా మిర్చి రైతులు మద్దతు ధర లేక అల్లాడుతున్నారు మార్కెట్లో వ్యాపారస్తులు కొనుగోలు చేయడం లేదు,మీర్చిదరలు పడిపోతున్నవి అని మీడియా ప్రతిపక్షాలు చెబుతున్న , రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు, అంతర్జాతీయంగా నాణ్యతతో కూడిన మిర్చిని వరంగల్ తెలంగాణ జిల్లాల రైతులు పండిస్తున్నా మార్కెట్లో మిర్చికి కనీస మద్దతు ధర రాకపోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు భాధ్యత వహించాలి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి మిర్చి రైతుల కష్టాలు తెలియజేయకపోవడ%శీ%, వ్యాపారస్తులతో మార్కెట్ అధికారులతో ధరలపైన సమీక్ష చేయకపోవడమే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తున్నది మార్కెట్లో ప్రస్తుతం మిర్చి కి లభిస్తున్న ధరతో పాటు రైతులకు అదనంగా క్వీ0 టాకు 10000 చెల్లించి కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను ఆదుకోవాలి మిర్చి పండించిన రైతులు ఎవరు అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ మీకు ఆ0డగ ఉంటుంది మిర్చికి మద్దతు ధర వచ్చే విధంగా పోరాటం చేస్తుంది , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మిర్చి రైతులను ఆదుకోవాలి వారికి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము

# కుట్ర రాజకీయాలకి కూకటి వేళ్లతో కూల్చేద్దాం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం రాజకీయ ఎదుగుదలను ఓర్చుకోలేని శిఖండి పాత్రధారులు పేరు చెప్పుకోలేని ఆడంగి నా కొడుకులు ఏదో రాస్తే నీకేమీ కాదు శ్రీహరన్న .నువ్వు శ్రీరామచంద్రుడివి.ఓటమే ఎరుగని అజాత శత్రువువి ఇంటి పైన రేకులు,వయసు పై బడిన వారు ఎక్కడానికి 6 లక్షలతో లిఫ్ట్ పెట్టుకుంటే ఓర్వలేక విషం కక్కే వీరికా తను భయపడేది.ఎక్కుకుంటూ తొక్కుకుంటూ రాలేదు శ్రీహరి. ప్రజల ప్రేమను గెలిచుకుంటూ వచ్చాడు.కుట్రలు కుతంత్రాలు కడుపుమంటలు సహజమే అయినా పరువు తీద్దాం, గౌరవం మీద దాడి చేద్దామని మీరనుకుంటే అది భ్రమే. ప్రజల సౌకర్యం కోసమే ఇంటి నిర్మాణంలో మార్పులు చేశాడు. చెయ్యి చాపిన ప్రతి ఒక్కరికి తనకు తోచినంత ఇచ్చి ఇప్పించి గొప్ప పేరు తెచ్చుకున్నాడు. స్వార్థంతో కూడిన పనులు చేయలేదనో,వ్యక్తిగత లాభాలు చూపలేదనో కక్ష పెంచుకొని ఎమ్మెల్యే కుటుంబాన్ని అబండాలు మోపాలని చూస్తున్నారు.నిజాలు తెలియకుండా, సాక్షాలు లేకుండా పిచ్చి కూతలు కూస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఎమ్మెల్యే పేరు చెప్పుకుని ఎవడో తిని ఉండొచ్చు. అంతమాత్రాన ఆధారాలు లేకుండా అడ్డంగా కూస్తున్నారు. గతంలో భర్త వెంట భార్య రాలేదా, గెలుపోటములకు బాధ్యత వహించలేదా. సామాన్య కుటుంబంలో పుట్టి సర్పంచ్ గా జడ్పిటిసిగా ఇప్పుడు ఎమ్మెల్యేగా భర్తకు తోడుగా ఓటమే ఎరుగని విజయాలను అందిస్తున్న ఆమెను వేలెత్తి చూపడానికి మనసేలా ఒప్పింది. ఆమె కూడా ఒకప్పటి ఎంపీటీసీ అన్న సంగతి మరిచిపోయారా.తన వారసత్వ కొనసాగింపు కొరకు కొడుకుని దింపడంలో తప్పుందా.మరో పదేళ్లు కూడా వీళ్ళే ఉ ంటారేమోనని భయపడుతున్నారా. పనులు చేయడానికి కాంట్రాక్టర్లను అడుక్కోవలసి వస్తుంది. వాళ్లతో 30% కమిషన్ తీసుకుంటాడా. ఎవడైనా ఇస్తాడా. ఓండు ఇసుక గతంలో జరగలేదా పేపర్లలో చూడలేదా. మరి ఇప్పుడు మన ఇసుక వాహనం యాప్ ద్వారానే సప్లై అవుతుంది కదా.విషయ పరిజ్ఞానం లోకజ్ఞానం లేని మీరు పిచ్చి రాతలు రాస్తూ కారుకూతలు కూస్తూ ఆవాకులు చివాకులు పేలుస్తూ ఎమ్మెల్యే మీద బురద అంటివ్వాలని చూస్తున్నారు. దమ్ము ధైర్యం ఉంటే ముందుకొచ్చి నిలదీయాలి. మనసులో కుట్ర పెట్టుకుని మంత్రి పదవి వస్తే ఇక మనల్ని మించిపోతాడని అక్కసుతో అడ్డం పడడానికి వేస్తున్న కుట్రలే ఇవి. మక్తల్ ప్రజలారా శ్రీహరి అన్న మీకు సోదర సమానుడే. అతని జీవితం మీకు తెలిసిన పుస్తకమే. రాజకీయ శక్తులు దొంగ చాటుగా కుట్రలు పన్నుతూ శ్రీహరి అన్నగారికి మంత్రి పదవి రానీయకుండా చేస్తున్న ప్రయత్నం ఇది. అన్నగారి అతి మంచితనం వల్లే ఈరోజు వీళ్లు ఇలా రెచ్చిపోతున్నారు. ఇక తగ్గేదే లేదు. ఈ కుట్రలు చేస్తున్నవారు తెర వెనక ఉండి నడిపిస్తున్న వారు ఏదో ఒక రోజు బయటికి రాక మానరు శిక్ష పడక తప్పదు. ఈ ఐదేళు సాధ్యమైనంతవరకు అభివృద్ధి చేసి చూపిస్తాడు. మక్తల్ చరిత్రలో మునుపెన్నడూ జరగని అభివృద్ధిని చేసి చూపిస్తాడు.హరన్న స్థానికుడు. బడుగు బలహీన వర్గానికి చెందిన వాడు. మీరు కాకపోతే మరెవరు అండగా ఉంటారు.ఒక పేద సామాన్య కార్యకర్త ఈరోజు ఎమ్మెల్యేగా అయ్యాడంటే అది మక్తల్ నియోజకవర్గ ప్రజలు కడుపులో దాచుకొని భుజానమోసి చేసిందే కదా. రాబోయే కాలంలో అదృష్టం బాగుంటే మంత్రి పదవి కూడా వరిస్తుంది. ఆయన చేస్తున్న సేవలు మక్తల్ ప్రజలు గుర్తిస్తూనే ఉన్నారు. ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే మీద కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నా వారిని కనుక్కొని భరతం పట్టాలని విజ్ఞప్తి.

# చిత్తనూరు, హిందూపూర్ లలోని ప్రమాదకరమైన ఇథనాల్ కంపెనీలను రద్దు చేయాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



నారాయణపేట జిల్లా మక్తల్.నియోజకవర్గం.చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో కింది నాలుగు ప్రధాన డిమాండ్ల కేంద్రీకృతంగా మహబూబ్నగర్ జిల్లా కేంద్రం చిన్న చింతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధర్నాలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ గా పాల్గొని మద్దతు తెలపడం జరిగింది చిత్తనూరులో ప్రమాదకరమైన సింథటిక్ కెమికల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలి కోయిల్ సాగర్ పూర్తి ఆయకట్టు 52 వేల ఎకరాలకు సాగునీటిని ఇచ్చే వరకు చిత్తనూరు ఇథనాల్ కంపెనీకి నీళ్లు ఇవ్వరాదు బాధిత రైతులు, పోరాట కమిటీ ప్రతినిధులపై పెట్టిన అక్రమ కేసులు, రౌడీ షీటును వెంటనే ఎత్తివేయాలి తెలంగాణలో ఏర్పాటు అవుతున్న 30 ఇథనాల్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలి ఈ కార్యక్రమంలో ప్రధానంగా రైతులు, నాయకులు మాట్లాడుతూ చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ నుండి వచ్చే ప్రమాదకర కాలుష్యాల వలన పరిసర గ్రామాల ప్రజల జీవనం,మూగజీవుల మనుగడ ప్రమాదంలోకి నెట్టబడుతాయని గత 3 సంవత్సరాలుగా శాంతియుతంగా పోరాటం చేసిన చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ పోరాటానికి నాడు మద్దతు తెలిపి,ఆ పోరాటంలో ఎన్నో ప్రగల్భాలు పలికి ఈ ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన దేవరకద్ర,మక్తల్ ప్రజా ప్రతినిధులు నేడు ఏమాత్రం నోరు మెదపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అదేవిధంగా ఈ కంపెనీ నుండి వచ్చే దుర్వాసన వల్ల శ్వాస కోశిత సంబంధిత వ్యాధులు,చర్మ వ్యాధుల బారిన పడుతున్నామని మరియు వ్యవసాయ పొలాల్లో పని చేసుకోలేక పూట గడవడం కష్టంగా మారిందని...ఈ విధంగా మాపల్లె బతుకులు బుగ్గిపాలు అవుతున్నాయని ప్రజలు,నెత్తి నోరు కొట్టుకుంటున్న పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుంటున్నారని ధ్వజమెత్తారు. ఇంకోవైపు పాలకులు రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతంగా ఉన్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ను లక్ష్యంగా చేసుకొని గద్వాల జిల్లా,రాజోలి మండలం, పెద్ద ధన్వాడ గ్రామం లో సైతం ఒక ఇథనాల్ కంపెనీ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారని,దానిలో భాగంగానే ఇప్పటికే మక్తల్ నియోజకవర్గం లోని చిత్తనూరు లో ఉన్న ఇథనాల్ కంపెనీని రద్దు చేయమని ఒకపైపు పోరాటం చేస్తుంటే, అది సరిపోదన్నట్టు మళ్ళీ మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలం,హిందూపూర్ గ్రామంలో మరొక ఇథనాల్ కంపెనీ ఏర్పాటు ఏర్పాటు చేయడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలని అనుమానాలను వ్యక్తం చేస్తూ... ఇంత జరుగుతున్న ఈ ప్రాంత పాలకులకు, ప్రతిపక్ష పార్టీల నాయకులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని తీవ్రంగా ఆవేదనను వ్యక్తం చేశారు చేశారు.కావున ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే చిత్తనూరు,హిందూపూర్ లో ఏర్పాటైన ఇథనాల్ కంపెనీలను రద్దు చేయాలని లేనియెడల రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు నాయకులకు సరైన గుణపాఠం చెప్పడానికి సిద్ధమవుతారని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, అంబేద్కర్ యువజన సంఘం ఉప్పరపల్లి అధ్యక్షులు బాలకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కన్న తల్లి పెట్టిన విషంతో మరణించిన చిన్నారి

**నిందితురాలు అరెస్టు కోసం డోర్నకల్ లో అర్ధరాత్రి నుండి కొనసాగుతున్న ధర్నా**
**నిందితురాలు కాల్ డేటా తీసి హత్య కుట్ర దారులను గుర్తించాలి**
**బంధువులను సముదాస్తున్న డోర్నకల్ పోలీసులు**
**మరణం వెనక ఉన్న ఉన్న వారిని గుర్తుంచడంలో పోలీసుల తాత్సరం**
**బంధువులతో రాయ, బేరం ఆడుతున్నట్లు అనుమానం..**
**మరో చిన్నారి పరిస్థితి ఆందోళన కరం..**
**కసాయి తల్లి కనపడుటలేదు..ఆమెను కాపాడేది ఎవరు..?**
**నిందితురాలిని కఠినంగా శిక్షించాలి అంటున్న మహిళలు..**
**నిందితురాలు భర్త మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్న తండా వాసులు.?**
**కారేపల్లి ప్రాంతం నివాసి అయిన ఒక పోలీసుపై అనుమానం...?**
**కారేపల్లి, ఖమ్మం, డోర్నకల్ లో పనిచేస్తూ రాసాలీలు?**
**కేసు నేను చూసుకుంటా అంటేనే పిల్లల హత్యలకు పూనుకున్న తల్లి**
**డోర్నకల్ లో చిన్నారి మృత దేహంతో కొనసాగుతున్న ధర్నా**

**డోర్నకల్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

జిల్లా ఎస్పీ పూర్తి స్థాయి విచారణ కోసం ప్రజల పట్టు చిన్నారి నిత్య శ్రీ మృతదేహంతో రాత్రి పది గంటల నుంచి కొనసాగుతున్న ధర్నా చిన్నారి నిత్య శ్రీ అంతక్రియలు జరిపి.ఆ పాపం మీము చేయుము. చిన్నారి నిత్య శ్రీ చంపిన తల్లి ఉషా వచ్చి.చిన్నారి నిత్య శ్రీ అంతక్రియలు జరపాలి ఉషా వచ్చే వరకు చిన్నారి నిత్య శ్రీ అంతక్రియలు చేసే ప్రసక్తే లేదు బి. ఆర్. ఎస్ రాష్ట్ర నేత కల్వకుంట్ల కవిత సందర్శించే అవకాశం



# స్కిల్స్ట్రైనింగ్ సెంటర్ను ప్రారంభించిన తెలంగాణరాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

మేడ్చల్ జిల్లా : కూకట్ పల్లి మండలంలోని ఎల్లమ్మ బండ లో అక్షయ విద్య కమ్యూనిటి లెర్నింగ్ అండ్ స్కిల్స్ ట్రైనింగ్ సెంటర్ ను తెలంగాణరాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు ప్రారంభించారు. ఈ కమ్యూనిటి హాల్ లో చిన్నారులకు అవసమైన మౌళిక వసతులు ఏర్పాటు చేసారన్నారు. చిన్న చిన్న ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 1 నుండి 6 వతరగతి చిన్నారులకు ప్రతిరోజు సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు ఉచితంగా ఇక్కడ చదువు చెప్పడము ఎంతో హర్షనీయమని గవకర్నర్ అన్నారు. ఈ ప్రాంతంలో ఇంటర్ డిగ్రీ చదువుకునే విద్యార్థులే వీరికి పాఠాలు చేప్పడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఈ సెంటర్ ను నిర్వహిస్తున్న అక్షయ ఫౌండేషన్ వారికి గవర్నర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎంఎల్ఎ అరికెపూడి గాంధీ, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం, అక్షయ పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ మెగాస్టార్ చిరంజీవి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్కు మెగాస్టార్ చిరంజీవి పెవిలియన్లో కూర్చుని ఆసక్తిగా మ్యాచ్ వీక్షిస్తున్న చిరంజీవి.

# సూళ్లూరుపేట వద్ద మార్నింగ్ స్టార్ బస్సు ప్రమాదం17 మందికి గాయాలు




**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట జాతీయ రహదారిపై ఎంఆర్ గ్రాండ్ హొటల్ వద్ద సోమవారం తెల్లవారుజామున 1:30 గంటలకు మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. పాండిచ్చేరి నుండి విజయవాడ వెళ్తన్న ఈ బస్సులో 34 మంది ప్రయాణికులు ఉన్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రయాణికులు తెలిపారు. ప్రమాదంలో 17 మంది గాయపడగా, వారిని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం చెన్నైకి తరలిస్తున్నట్లు సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ తెలిపారు. ఎస్సై బ్రహ్మనాయుడు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురికి తీవ్ర గాయాలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆళ్ళపల్లి : రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురికి తీవ్ర గాయాలైన ఘటన ఆళ్ళపల్లి మండలంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అర్వపల్లి రేవంత్, స్థానికుల కథనం ప్రకారం.. ఆళ్ళపల్లి మండలంలోని చింతోళ్లగుంపు గ్రామానికి చెందిన తాటి శ్రీను తన చిన్నారి కూతురు హర్షికశ్రీని తీసుకుని ద్విచక్ర వాహనంపై టేకులపల్లి మండలంలోని తడికలపుడి గ్రామంలో ఉన్న తన అత్తగారింటికి బయలుదేరాడు. మార్గమధ్యంలో సిద్దారం గ్రామ సమీపంలోని ఉన్న మూల మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొంది. దాంతో బైక్ పై ఉన్న శ్రీను, అతని కూతురు హర్షికశ్రీ రోడ్డు పక్కనే ఉన్న గోతిలో పడ్డారు.

# నేటి నుండి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు!




**అమరావతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఇవాళ ప్రారంభం కానున్నాయి. ఇవాళ ఉదయం 10 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. తర్వాత అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు నేతృత్వంలో బిజినెస్ అడ్వైజరీ కమిటీ బిఎసి సమావేశం జరుగుతుంది. సభ ఎన్ని రోజులు నిర్వహించాలనే అంశంపై బిఎసి లో నిర్ణయం తీసుకుంటారు. ఇక 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ను ఈ నెల 28న సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇక, అసెంబ్లీ సమా వేశాలకు వైసీపీ అధినేత జగన్ సహా ఆ పార్టీ ఎమ్మె ల్యేలంతా హాజరుకానున్నారు. తమను చూసి ప్రభుత్వం భయపడుతోందంటున్న వైసీపీ%ా% అందుకే సభను ఏకపక్షంగా నడపాలని చూస్తుందని ఆరోపించింది. తమ అధినేత వైఎస్ జగన్కు ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వాలని డిమాండ్ చేయనుంది. అలాగే, ఎన్ని కల హామీలు సహా పలు అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని వైసీపీ భావిస్తుంది. దీంతో సభ హాట్హాట్గా సాగే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ కారణంగా ఈ సారి వెంకటపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లు అర్పించే కార్యక్రమాన్ని రద్దు చేసుకుంది టీటీడీ.. అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు ముందుగా ఎన్టీఆర్,విగ్రహానికి నివాళు లు అర్పించి సభకు హాజర వుతారు నేతలు. కానీ%ా% కోడ్ ఉండడంతో ఈ కార్య క్రమం రద్దు చేసుకున్నారు.. నేరుగా అసెంబ్లీకే రానున్నారు టీడీపీ సభ్యులు.. మరోవైపు ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జనసేన శాసన సభాపక్ష సమావేశం జరిగింది. అసెంబ్లీ, శాసన మండలిలో అనుసరించాల్సిన వ్యూహా లపై ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్.. అసెంబ్లీ సమావేశాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు డిజిపి అధికారులతో సహా పలువురు ఉన్నతాధికారు లతో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు స్పీకర్ అయ్యన్న పాత్రుడు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని వైసిపి నిర్ణయించడంతో ఈ సారి బడ్జెట్ సెషన్ హాట్హాట్గా సాగనుంది.

# నేటి నుంచి ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు నేటి(సోమవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుప్తాను అసెంబ్లీ స్పీకర్గా నామినేట్ చేయడానికి సీఎం రేఖా గుప్తా తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు స్పీకర్ ఎన్నిక జరగనుంది. కొత్తగా ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారంలో, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిపక్షంలో కూర్చోనుంది.

# అసెంబ్లీ నుంచి వైసీపీ వాకౌట్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్నారు. కాగా.. అసెంబ్లీలో వైఎస్సార్సీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. "అసెంబ్లీలో ప్రతిపక్షాన్ని గుర్తించండి. ప్రజల గొంతుక వినిపించాలంటే ప్రతిపక్ష హెూదా ఇవ్వాల్సిందే" అంటూ నిరసనకు దిగారు. అనంతరం గవర్నర్ ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

# న్యాయవాదులను కలిసిన మక్తల్ ఎమ్మెల్యే, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





**సంగారెడ్డి: ఫిబ్రవరి 24 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సంగారెడ్డి జిల్లా కోర్ట్ ఆవరణంలోన్యాయవాదులను కలిసి వారి యొక్క అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి వేయవలసిందిగా కోరడం జరిగింది ఇందులో భాగంగా జిల్లా ఓబీసీఎల్ చైర్మన్ జొన్నాడ మవీన్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పీటర్ జైపాల్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి,

**నివాస్ న్యూస్ నర్సంపేట**

రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట లోని ఆర్డిఓ కి ప్రతినిధి వర్గముగా వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్లపైడి ఈ క్రింది విధముగా మాట్లాడటం జరిగింది. వరంగల్ జిల్లాలో నర్సంపేట డివిజన్ లో మిర్చి పంటను విరివిగా సాగు చేయడం జరుగుతున్నది మిర్చి రైతులు నారు పోసి, మిర్చి పంటను నాటి నప్పటి నుండి ఆ పంటలకు వస్తున్న చీడపీడలను అరికట్టుటకు నిరంతరం పురుగుమందులను పిచికారి చేయటం జరుగుచున్నది. అలాగే ఆ పంటను ఏపుగా ఎదుగుదల కోసం ఎరువులు వేయటం జరుగుతుంది. ఈ విత్తనాలకు ఎరువులకు పురుగుమందులకు కంపనీలకు తమ ఇష్టానుసారం ధరలు పెంచుకొని రైతులను నిలువునా నష్టపరుచుతున్నారు. మిర్చి పంటను సాగు చేయుటకు రైతులు ఎన్నో కష్టనష్టాలను భరిస్తూ వివిధ రకాల రోగాల నుండి పంటను రక్షించుకుని మిర్చి పంటను సాగు చేస్తే చివరికి పంట చేతికి వచ్చే సమయంలో ఏదో ఒక రకమైన అంతుచిక్కని వైరస్ సోకి పూర్తిగా పంట నష్టపోవడం జరుగుచున్నది గత ఆరు ఏడు సంవత్సరములుగా ఈ పరిస్థితి కొనసాగుతున్నది. ఇలాంటి అంతు చిక్కని వైరస్లను అరికట్టుటకు మన దేశంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వాలు విఫలమైనాయి ఇన్నింటి మధ్య చివరికి పంటను పండించి రైతు మిర్చి పంటను వరంగల్ వ్యవసాయ మార్కెట్ కు తీసుకువస్తే వ్యవసాయ మార్కెట్ లోని అర్థిదారులు, వ్యాపారస్తులు కుమ్మక్కై రైతుల పంటలకు కనీస ధరలు పెట్టకుండా నిలువునా ముంచుతున్నారు. అర్థిదారులు అర్థి కమిషన్ పేరుతో 5% తీసుకున్నాను మార్కెట్ అధికారులు నిమ్మకు నీలెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారే తప్ప రైతుల సంక్షేమం కోసం ఏం మాత్రం కూడా ఆలోచించటం లేదు. మిర్చి




రైతులు సుమారుగా ఒక ఎకరాకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు కూలీలతో కలిపి ఎకరాకు 1,50,000 నుండి 2 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరుగుతున్నది. రైతులు చేసే ఈ పెట్టుబడులకు కనీసం బ్యాంకులు, ప్రభుత్వాలు సహకరించడం లేదు దీనితో ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడితే కనీస ధర లేకపోవడంతో మిర్చి రైతులు ఈరోజు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి నేడు నెలకొంది కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి మిర్చి ని ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ పర్మిషన్ ఇచ్చి రైతుల పెట్టుబడులను దృష్టిలో ఉంచుకొని రైతుల మిర్చికి గిట్టుబాటు ధర నిర్ణయించి ప్రభుత్వాలే కొనుగోలు చేసి మిర్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్, బర్ల గౌరయ్య, ఎలకంటి చిన్న కుమారస్వామి, అజ్మీర శివరాం, అజ్మీర ఫుల్ సింగ్, బక్కతట్ల శోభ, భాష బోయిన అనిత, బొనగిరి రామ్మూర్తి, రాజు, అందే లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన ఎపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్

## పట్టణంలోని పలు గ్రూప్2 మెయిన్స్ పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

**తిరుపతి, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

నేటి ఆదివారం జరిగిన ఎపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. ఆదివారము ఉదయం 10 నుండి 12.30 గంటల వరకు మధ్యాహ్నం 3.00 నుండి 5:30 గంటల వరకు రెండు సెషన్ల లో ఎపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష నిర్వహణ జరిగిందనీ, తిరుపతిలో నిర్వహించిన 13 పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్షలకు 5801 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఉదయం పేపర్ 1 పరీక్షకు 5055 మంది హాజరు కాగా 87.14 శాతంగా, మధ్యాహ్నం పేపర్ 2 పరీక్షకు 5046 మంది హాజరు కాగా 86.99 శాతం మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుండి బందోబస్తు నడుమ సంబంధిత పరీక్ష కేంద్రాలకు తరలించడం జరిగిందని, అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఉ




దయం పట్టణంలోని సదరు గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష కేంద్రాలను పలు వాటిని ఆకస్మిక తనిఖీ చేసారు. ఏపీపిఎస్సి నిబంధనల మేరకు అన్ని విధాల పకడ్బందీ చర్యలు చేపట్టి పరీక్షలు నిర్వహించామని, అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# తిరుమలలో భక్తులకు నాణ్యమైన ఆహారం తక్కువ ధరకే అందించే బ్రాండెడ్ హెూటల్




తిరుమల నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24 తిరుమలలో భక్తులకు నాణ్యమైన ఆహారాన్ని తక్కువ ధరకు అందించేలా పేరొందిన బ్రాండెడ్ హెూటళ్లు ఏర్పాటు చేసే విధానాన్ని తీసుకొస్తున్నారు. బ్రాండెడ్ హెూటళ్లు వాటి పేరు, ప్రఖ్యాతుల కోసం భక్తులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తాయని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు కొత్త హెూటల్స్కు సంబంధించిన లైసెన్స్ జారీ చేసేందుకు విధి విధానాలు ఖరారు చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల


PRESS NOTE

Sub:- Biennial Elections to the Legislative Councils of Andhra Pradesh and Telangana by the Members of Legislative Assembly (MLAs) to fill the seats of members retiring on 29.03.2025-reg.

The term of office of 10 members of Legislative Councils of Andhra Pradesh and Telangana elected by the Members of respective Legislative Assemblies (MLAs) is due to expire on their retirement on 29.03.2025 as per the following details: -

ANDHRA PRADESH

| S. No | Name of Member | Date of Retirement |
|---|---|---|
| 1. | Krishna Murthy Janga (vacant w.e.f. 15.05.2024) | 29.03.2025 |
| 2. | Duvvarapu Rama Rao | |
| 3. | Parchuri Ashok Babu | |
| 4. | B. Tirumala Naidu | |
| 5. | Ramakrishnudu Yanamala | |

TELANGANA

| | | |
|---|---|---|
| 1. | Mohd. Mahmood Ali | 29.03.2025 |
| 2. | Satyavathi Rathod | |
| 3. | Seri Subash Reddy | |
| 4. | Mallesham Yegge | |
| 5. | Mirza Riyazul Hassan Effendi | |

2. The Commission has decided to conduct above mentioned biennial elections to the Legislative Councils of Andhra Pradesh and Telangana by Members of respective Legislative Assemblies in accordance with the following programme:-

| S. No. | Events | Dates |
|---|---|---|
| 1. | Issue of Notification | 03rd March, 2025 (Monday) |
| 2. | Last Date of making nominations | 10th March, 2025 (Monday) |
| 3. | Scrutiny of nominations | 11th March, 2025 (Tuesday) |
| 4. | Last date for withdrawal of candidatures | 13th March, 2025 (Thursday) |
| 5. | Date of Poll | **20th March, 2025 (Thursday)** |
| 6. | Hours of Poll | 09:00 am- 04:00 pm |
| 7. | Counting of Votes | 20th March, 2025 (Thursday) at 05:00 pm |
| 8. | Date before which election shall be completed | 24th March, 2025 (Monday) |

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ హూ మార్చి 3న నోటిఫికేషన్ మార్చి 20న పోలింగ్, కౌంటింగ్

# విడాకులు వాపస్ తీసుకున్న ఏఆర్ రెహమాన్!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

ఇటీవల కాలంలో మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్, అతని భార్య సైరా భాను విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో సినీ వర్గాలు, అభిమానులు షాక్‌కు గురయ్యారు. అయితే తాజాగా వీరు తమ విడాకులు వాపస్ తీసుకుంటున్నట్లు సైరా తరపు న్యాయవాది వెల్లడించారు. కాగా ఇటీవల సైరా భాను అనారోగ్యానికి గురైతే రెహమాన్ అండగా ఉన్నారని, ఈ కారణంగానే విడాకులు వాపస్ తీసుకుంటున్నట్లు తెలిపారు.

# కోటి రుద్రాక్షలింగానికి ప్రత్యేక అభిషేకాలు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 24,నివాస్ న్యూస్.**

ఫసల్వాది సమీపంలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో కోటి రుద్రాక్షలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివలింగానికి సోమవారం వైభవంగా అభిషేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. వామదేవ తార్చన అభిషేకంతో ప్రారంభమైన ఈ విశేష పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఓం నమశ్శివాయ అంటూ భక్తులు నామస్మరణ చేసి భక్తి భావంతో శివార్చన చేశారు. ఆలయ పరిసరాలు శివ నామస్మరణతో మార్మోగాయి. ప్రత్యేకంగా జరిగిన అభిషేకాలు, శివ పారాయణం భక్తుల మనస్సులను భక్తి మయంగా మారుస్తున్నాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యాపీఠం ఆధ్వర్యంలో మరిన్ని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు


# ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని విధులకు హాజరయే కార్మికుల ఇబ్బందులు తొలగించండ యూనియన్ ప్రధాన కార్యదర్శి ధర్మాల వెంకటరమణారెడ్డిడీవీ రమణ



**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో అంకితభావంతో అహర్నిశలు విశ్టుష్టమైన సేవలను అనిర్వచనీయమైన రీతిలో అందిస్తూ..స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న కార్మికులు బీ షిఫ్టు ముగించుకుని ఇంటికి వెళ్ళాలన్నా,సీ షిఫ్టుకి ఫ్యాక్టరీలోకి వచ్చి విధులకు హాజరవాలనుకున్న ఉద్యోగులు,కాంట్రాక్టు కార్మికులు పెదగంట్యాడ మెయిన్ రోడ్డు నుంచి ఉక్కు బాలచెఱువు(బీసీ)గేటుకు వెళ్లే రహదారిలో విద్యుత్ దీపాలు లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఉక్కు వైయస్సార్టీయూసీ ప్రధాన కార్యదర్శి ధర్మాల వెంకటరమణారెడ్డి(డీవీ రమణ)బాధాతప్త హృదయంతో అన్నారు,ఉక్కు బీ,సీ షిఫ్టులకు హాజరవుతున్న ఉద్యోగులు,కాంట్రాక్టు కార్మికులు ప్రతీ దినం ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన వైయస్సార్టీయూసీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ కో-ఆర్డినేటర్ తిప్పల గురునాథరెడ్డి,సేఫ్టీ డిప్యూటీ జనరల్ మేనేజర్(డీజీఎం)తో పాటు సీఎంఈ కృష్ణమూర్తి,సిబ్బందితో పాటు ఇతర సేఫ్టీ అధికారులకు సమస్యను విపులంగా వివరించి,బీసీ గేటు వద్దకు తీసుకొచ్చి కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూపించారు,ఈ కార్యక్రమంలో వైయస్సార్ యూనియన్ అధ్యక్షులు కర్రి దాలినాయుడు,యూనియన్ యువ కార్మికులు పాలిశెట్టి మహేష్,యూనియన్ కార్యవర్గ సభ్యులు,ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళా నుంచి వస్తూ రోడ్డు ప్రమాదం... దంపతుల మృతి




**సంగారెడ్డి, ఫిబ్రవరి 24,నివాస్ న్యూస్ .**

...కుంభమేళా సందర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరిగేషన్ డీఈ వెంకటరామిరెడ్డి, అతని భార్య విలాసిని దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనతో సంగారెడ్డి పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే, న్యాల్కల్ మండలం చెందిన వెంకటరామిరెడ్డి ప్రస్తుతం సంగారెడ్డి పట్టణంలోని ఆదర్శనగర్‌లో నివాసం ఉంటున్నారు. ఇరిగేషన్ శాఖలో ఏఈగా చేరిన ఆయన నారాయణఖేడ్, జహీరాబాద్, సంగారెడ్డి ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. కుంభమేళా సందర్శనానికి వెళ్లిన దంపతులు తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్త తెలిసిన వెంటనే బంధువులు, స్నేహితులు, సహచర ఉద్యోగులు విషాదంలో మునిగిపోయారు. ఆదర్శనగర్ కాలనీలో కుటుంబ సభ్యుల రోదన మిన్నంటింది. వారి మరణం బాధాకరమని సన్నిహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# నేడు రైతుల అకౌంట్లో పీఎం కిసాన్ డబ్బులు జమ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**

హైదరాబాద్ దేశంలోని రైతులకు అదిరిపోయే శుభవార్త చెప్పింది మోడీ ప్రభుత్వం. కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులను ఇవాళ రైతుల అకౌంట్లో వేయనుంది ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్. ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే 18 విడతల్లో డబ్బులు జమ చేసింది ప్రధాని మోడీ ప్రభుత్వం. అయితే ఇవాళ 19వ విడత డబ్బులను విడుదల చేయనుంది. బీహార్ రాష్ట్రంలో ఉన్న భాగల్పూర్ లో జరిగే ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారు. ఈ సందర్భంగా పీఎం కిసాన్ నిధులను విడుదల చేస్తారు. దాదాపు 22 వేల కోట్లను 9.8 కోట్ల మంది రైతుల ఖాతాలలో జమ చేయనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. పిఎం కిసాన్ పథకం కింద సంవత్సరానికి 6000 రూపాయలు రైతుల అకౌంట్లో వేస్తుంది మోడీ సర్కార్. మూడు విడతల్లో 2000 రూపాయల చొప్పున.. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి జమ చేస్తోంది. త్వరలోనే దీని పరిధి పదివేల రూపాయలకు కూడా పెంచబోతున్నారని వార్తలు వస్తున్నాయి.

# ఏపీ బడ్జెట్ సమావేశాలు ఎల్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం హైలైట్స్.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24**




ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్ర గవర్నర్ పోలవరం, అమరావతిని పట్టాలెక్కించామని వెల్లడి విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టామని వెల్లడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించిందని వ్యాఖ్య బీసీల ఉన్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామన్న గవర్నర్

గవర్నర్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు

సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత తలసరి ఆదాయం పెరిగింది. ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పెన్షన్లను రూ. 4 వేలకు పెంచాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. అన్న క్యాంటీన్లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. పోలవరం, అమరావతిని పట్టాలెక్కించాం. ఇప్పటి వరకు ఇన్వెస్టర్లు రూ. 6.5 లక్షల పెట్టుబడులు పెట్టారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది. పరిశ్రమలు, పరిపాలన, ఆర్థిక వృద్ధిలో ఏఐని వినియోగిస్తున్నాం. పీపుల్స్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్ సిద్ధం చేశాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. బీసీ వర్గాల ఉన్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాం. నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాం. వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ ఆగిపోయింది. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. మెరిట్ ఆధారంగా 9 యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. 2027 నాటికి పోలవరంను పూర్తి చేస్తాం. పోలవరం-బనకచర్ల పూర్తయితే రాయలసీమలో కరవు ఉండదు. ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్త ఉండాలనేది మా లక్ష్యం. ఏపీని ఐటీలో టాప్ లో నిలిపేలా కొత్త ఐటీ పాలసీ తీసుకొచ్చాం. వైసీపీ నిలిపివేసిన 93 కేంద్ర పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించాం. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. వెలిగొండ ప్రాజెక్ట్ ను త్వరలోనే పూర్తిచేస్తాం. 10 పోర్టులను అంతర్జాతీయ పోర్టులుగా అభివృద్ధి చేస్తున్నాం. 2029 నాటికి విశాఖలో 46 కిలోమీటర్లు, విజయవాడలో 38.40 కిలోమీటర్ల మెట్రో రైల్ నిర్మాణం జరుగుతుంది. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేశాం.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారగోని రాజబాబు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

ములుగు కన్నాయిగూడెం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24



నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి అధికారం తెప్పించడం కోసం మండలంలో చాలా కష్టపడిన రాజబాబు మరణం చాలా బాధాకర రాజబాబు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్ని కష్టాలలోనైనా కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుంది అని ఆర్థిక సహాయం అందజేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకు లు సోమవారం రోజునా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారగోని రాజబాబు గత వారం రోజుల క్రితం బైక్ అదుపుతప్పి రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది రాజబాబు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అనుక్షణం నిరంతరం పేదల సంక్షేమ పథకాల కోసం పేద ప్రజలకు అందేలా మన పార్టీ అధికారం రావాలని ఎన్నికలో ఎంతో కష్టపడి అధికారం తీసుకరావడానికి మండలంలో చాలా కష్టపడ్డారు అలాంటి రాజబాబు చనిపోవడం చాలా బాధాకరం వారికీ వారి కుటుంబానికి అర్హత అయినా ప్రతి సంక్షేమ పథకాలు అందేలా మంత్రిగారు మన సీతక్క కాంగ్రెస్ పార్టీ పక్షణ అండగా ఉంటాం అని,మారగోని రాజబాబు కుటుంబానికి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సునార్కని నారాయణ, మండల ఇంచార్జి జాడి రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సునార్కని సాంభశివ, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ దుర్గం బైరేష్, ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు సునార్కని జెలందర్,గ్రామ సీనియర్ నాయకులు తాటి లచ్చులు సునార్కని ఆనందరావు, తాటి రాజు, కోరుకొప్పుల లచ్చులు, ఎఫ్ ఎ సునార్కని నారాయణ, జనగాం మహేష్, ముక్కెర రాజు, మారగోని కిష్టయ్య చంటి, జంపయ్య పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : డిఆర్డిఓ కి వినతి పత్రం





సంగారెడ్డి,ఫిబ్రవరి 24,నివాస్ న్యూస్...జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిఆర్ఓ పద్మజారాణి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయి. అనేక ఒడిదుడుకుల మధ్య విలేఖరి వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారు. చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయి అని అన్నారు. టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యదర్శి సీలంకోటి సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ సోమవారం రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది అని. అందులో భాగంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు: 1). ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలి. 2). కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి. ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలి. జర్నలిస్టుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలి. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలి. 3). కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైంది. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసింది. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలి. 4) ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలి. 5). రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి. ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శిలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఉపాధ్యక్షులుమేకల కృష్ణ. పబ్బతి సంతోష్, మణికొండ బస్వరాజ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలియా నవీన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులుఎం. శరత్ బాబు సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులుఎన్. రాజు గౌడ్ డివిజన్ కార్యదర్శి,సిహెచ్. రాజు,పటాన్ చెరు డివిజన్ అధ్యక్షులు బాధిని శ్రీనివాస్,డివిజన్ కార్యదర్శి కొత్తకొండ సత్యం,సభ్యులు, నరేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, దేవదాస్, రవి, అనిల్, వీరేశం, అనిల్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు

# మహాలక్ష్మి పెట్రోల్ బంక్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆళ్ళపల్లి : ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని మహాలక్ష్మి పెట్రోల్ బంక్ లో కల్తీ పెట్రోల్, డీజిల్ విక్రయాలు నిర్వహిస్తున్న సంబంధిత బంక్ యాజమాన్యం పై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో తహసీల్ ముందు ధర్నా నిర్వహించి, స్థానిక రెవెన్యూ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పూనెం రంగన్న, జిల్లా నాయకులు కొక్కు సారంగపాణి, బట్టు ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ నెల ఫిబ్రవరి 21వ తేదీన తునికిబండల గ్రామానికి చెందిన రైతు గొగ్గెల రామయ్య ట్రాక్టర్ లో ఆళ్ళపల్లిలోని మహాలక్ష్మి బంక్ లో డీజిల్ కొట్టించుకున్న కొద్దిసేపటికే ఇంజను చెడిపోయి ఇంజన్ ఆగిపోయిందని ఆరోపించారు. గతంలో సైతం ఇలాంటి ఘటనలు జరిగినా గాని యాజమాన్యం పట్టించుకోకుండా యధేచ్ఛగా కల్తీ విక్రయాలు కొనసాగిస్తున్నారని విమర్శించారు. గత వర్షాకాల సీజన్ లో సైతం పెట్రోల్, డీజిల్ నిల్వ ఉంచిన బావుల్లో వర్షపు నీరు కలిసిందని, దాన్ని బంక్ యాజమాన్యం పట్టించుకోకుండానే వినియోగదారులకు పెట్రోల్, డీజిల్ అమ్మకాలు జరిపారని ఆరోపించారు.

# పాక్ పనిబట్టారు మనదే పైచేయి

హైద్రా భాద్ నివాస్ న్యూస్ పి ఫిబ్రవరి 24

పాకిస్థాన్‌ను చిత్తుచేసిన టీమిండియా ఐసీసీ టోర్నమెంట్లలో ఆ జట్టుపై ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. ఇప్పటిదాకా ఐసీసీ ఈవెంట్లలో (టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్, చాంపియన్స్ ట్రోఫీ) ఇరుజట్లు 22 సార్లు తలపడితే, భారత్ ఏకంగా 18 విజయాలతో పైచేయి సాధించింది. చాంపియన్స్ ట్రోఫీలో మూడుసార్లు (2004, 2009, 2017లో), టీ20 ప్రపంచకప్ (2021)లో ఓసారి భారత్‌పై పాక్ గెలిచింది. కోట్లాదిమంది భారతీయులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన మ్యాచ్ ఆశించిన రీతిలోనే ముగిసింది. బలాబలాల విషయంలో సమవుజ్జీ కాకపోయినా అనిశ్చితి ఆటకు మారుపేరు పాకిస్థాన్. అందుకే ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో? అనే సందేహం అందరిలోనూ నెలకొంది. కానీ ఛేజింగ్‌లో రారాజు 'కింగ్' కోహ్లీ ఎక్కడ, ఎవరితో ఆడాలో అక్కడే కదం తొక్కాడు. ప్రత్యర్థి పాక్ అయినప్పుడు విరాటుడి విశ్వరూపం ఎలా ఉంటుందో మరోసారి కళ్లముందుంచాడు. చివరికంటా నిలిచి అజేయ శతకంతో మురిపించాడు. అతడికి శ్రేయాస్, గిల్ కూడా జత కలవడంతో ఛేదన సులువైంది. అటు వరుసగా రెండో ఓటమితో ఆతిథ్య పాక్ తమ సెమీస్ ఆశలపై ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సిందే. మరోవైపు భారత్ నాకౌట్ బెర్తు దాదాపు ఖరారైనట్టే. దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీకి తలమానికంగా నిలిచిన భారత్–పాకిస్థాన్ మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. అటు బౌలింగ్.. ఇటు బ్యాటింగ్‌లోనూ అదరగొట్టిన టీమిండియా వరుసగా రెండో విజయం అందుకుంది. ఆదివారం పాక్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ (111 బంతుల్లో 7 ఫోర్లతో 100 నాటౌట్) అజేయ శతకం సాధించగా, మరో 45 బంతులుండగానే భారత్ ఆరు వికెట్ల తేడాతో నెగ్గింది. తద్వారా 2017 సీటీ ఫైనల్లో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నట్టయ్యింది. గ్రూప్ 'ఎ'లో నాలుగు పాయింట్లతో భారత్ దాదాపు సెమీస్ బెర్త్‌ను ఖాయం చేసుకోగా, ఆఖరి మ్యాచ్ మార్చి 2న కివీసతో తలపడుతుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. సౌద్ షకీల్ (62), రిజ్వాన్ (46), ఖుష్‌దిల్ (38) కీలక ఇన్నింగ్స్ ఆడారు. స్పిన్నర్ కుల్దీపనకు మూడు, హార్దిక్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో భారత్ 42.3 ఓవర్లలో 4 వికెట్లకు 244 పరుగులు చేసి గెలిచింది. శ్రేయాస్ (56), గిల్ (46) సహకరించారు. విరాట్ శతకంలో 72 పరుగులు సింగిల్స్, డబుల్స్ రూపంలో రావడం అతడి ఫిట్‌నెస్ స్థాయిని తెలుపుతుంది. షహీన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. సమష్టి రాణింపుతో.ఓ మాదిరి ఛేదనలో భారత్‌ను పాక్ బౌలర్లు పెద్దగా ఇబ్బంది పెట్టలేకపోయారు. దీనికితోడు వారి పేలవ ఫీల్డింగ్ కూడా తోడైంది. అటు విరాట్ సెంచరీ, శ్రేయాస్ హాఫ్ సెంచరీ, గిల్ సమన్వయ ఆటతీరుతో జట్టు సునాయాసంగా నెగ్గింది. ఆరంభంలో పేసర్ షహీన్ సూపర్ యార్కర్లతో కట్టడి చేసే ప్రయత్నం చేశాడు. కానీ రోహిత్ (20) రెండో ఓవర్లో 4,6తో ఎదురుదాడికి దిగాడు. అటు గిల్ మూడో ఓవర్లో రెండు ఫోర్లతో ఆకట్టుకున్నాడు. దీంతో ఒత్తిడిని తగ్గించారు. చివరకు షహీన్ ఇన్‌స్వింగ్ యార్కర్‌కు రోహిత్ క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు. అయితే ఈ సంతోషాన్ని గిల్–విరాట్ వమ్ము చేశారు. షహీన్ వేసిన ఇన్నింగ్స్ ఏడో ఓవర్‌లో గిల్ మూడు ఫోర్లతో 14 రన్స్ రాబట్టి అతడి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాడు. పిచ్‌ను అర్థం చేసుకుంటూ ఎక్కువగా సింగిల్స్‌పై దృష్టి సారిస్తూ వీరు స్కోరును ముందుకు నడిపారు. అయితే వరుసగా ఐదో 50ం స్కోరు ఖాయమనిపించిన వేళ గిల్‌ను స్పిన్నర్ అబ్రార్ బౌల్డ్ చేశాడు. దీంతో రెండో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత విరాట్‌కు జతగా శ్రేయాస్ కలవడంతో పాక్ బౌలర్ల కష్టాలు రెట్టింపయ్యాయి. అటు బంతి కూడా చక్కగా బ్యాట్ మీదకు రావడంతో ఈ జోడీ ఆడుతూ పాడుతూ బ్యాటింగ్ సాగించింది. ఈ క్రమంలో ఇద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకోగా, అటు 36వ ఓవర్‌లోనే స్కోరు 200కి చేరింది. అయితే విజయానికి మరో 28 పరుగుల దూరంలో శ్రేయాస్ కవర్స్‌లో ఇచ్చిన క్యాచ్‌ను ఇమామ్ గాల్లోకి డైవ్ చేస్తూ పట్టేశాడు. తర్వాతి ఓవర్‌లోనే హార్దిక్ (8) కూడా వెనుదిరిగాడు. ఈ దశలో విరాట్ శతకానికి, జట్టు విజయానికి సమాన పరుగులు అవసరపడడంతో అభిమానుల్లో కాస్త ఉత్కంఠ నెలకొంది. కానీ 43వ ఓవర్‌లో ఓ చక్కటి ఫోర్‌తో ఆ రెండింటినీ పూర్తి చేసి అందరినీ సంబరాల్లో ముంచెత్తాడు. ఆదుకున్న షకీల్–రిజ్వాన్: టాస్ గెలిచిన వెంటనే పాక్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఇక్కడి పిచ్ ఛేజింగ్‌కు కష్టమనే భావనలో ఈ నిర్ణయం తీసుకోగా.. భారత బౌలర్లు అంత సులువుగా పరుగులేమీ ఇవ్వలేదు. బంతి బ్యాట్ మీదకు రాకపోవడంతో పాక్ బ్యాటర్లు ఇబ్బందిపడ్డారు. అయితే సౌద్ షకీల్ అర్ధసెంచరీ, కెప్టెన్ రిజ్వాన్ సంయమన ఆటతీరుతో పాటు చివర్లో ఖుష్‌దిల్ వేగంతో జట్టు స్కోరు ఫర్వాలేదనిపించింది. షమి ఏకంగా ఐదు వైడ్లతో ఓవర్‌ను ఆరంభించడం గమనార్హం. ఇక ఓపెనర్ బాబర్ ఆజమ్ (23) క్రీజులో ఉన్నంత సేపు చక్కటి షాట్లతో ఆకట్టుకున్నాడు. ఐదు ఫోర్లతో జోరు మీదున్న అతడి నుంచి భారీ ఇన్నింగ్స్ వస్తుందనిపించినా హార్దిక్‌కు చిక్కాడు. ఆ వెంటనే మరో ఓపెనర్ ఇమామ్ (10)ను అక్షర్ కళ్లుచెదిరే రీతిలో రనౌట్ చేయడంతో పవర్‌ప్లేలో పాక్ రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో జట్టుపై ఒత్తిడి పడనీయకుండా కెప్టెన్ రిజ్వాన్, సౌద్ షకీల్ మాత్రం పట్టుదలగా ఆడారు. మధ్య ఓవర్లలో పిచ్ నెమ్మదించడంతో పరుగులు కష్టమయ్యాయి. ముఖ్యంగా స్పిన్నర్ కుల్దీప్ ఇబ్బందిపెట్టాడు. వికెట్‌ను కాపాడుకునే క్రమంలో రిజ్వాన్–షకీల్ జోడీ కూడా ఎలాంటి దూకుడు ప్రదర్శించలేదు. దీంతో 55 బంతులపాటు కనీసం ఫోర్ కూడా నమోదుకాలేదు. కానీ ఓపికతో ఆడిన ఈ ఇద్దరూ స్కోరును 34వ ఓవర్‌లో 150 దాటించారు. ఇక 24 ఓవర్లపాటు క్రీజులో నిలిచి భారత్‌ను విసిగించిన జోడీకి 34వ ఓవర్‌లో బ్రేక్ పడింది. రిజ్వాన్‌ను అక్షర్ బౌల్డ్ చేయడంతో మూడో వికెట్‌కు 104 పరుగుల కీలక భాగస్వామ్యం ముగిసింది. ఈ వికెట్‌తో పాక్ బ్యాటింగ్ ఆర్డర్ కూడా చెల్లాచెదురైంది. హాఫ్ సెంచరీతో జోరు మీదున్న షకీల్‌ను తర్వాతి ఓవర్‌లో హార్దిక్ దెబ్బతీశాడు. ఆ తర్వాత కుల్దీప్ ఒకే ఓవర్‌లో రెండు వికెట్లతో పాక్‌ను మరింత ఒత్తిడిలోకి నెట్టాడు. చివర్లో ఖుష్‌దిల్ మాత్రం బంతికో పరుగు చొప్పున సాధించాడు. తమ ఇన్నింగ్స్‌లో తొలి సిక్సర్‌ను 42వ ఓవర్‌లో అతడే సాధించాడు. ఆఖరి ఓవర్‌లో ఖుష్‌దిల్ వికెట్‌ను రాణా తీయడంతో పాక్ ఆట ముగిసింది.




స్కోరుబోర్డు

పాకిస్థాన్: ఇమామ్ ఉల్ హక్ (రనౌట్) 10బీ బాబర్ (సి) రాహుల్ (బి) హార్దిక్ 23బీ సౌద్ షకీల్ (సి) అక్షర్ (బి) హార్దిక్ 62బీ రిజ్వాన్ (బి) అక్షర్ 46బీ సల్మాన్ ఆఘా (సి) జడేజా (బి) కుల్దీప్ 19బీ తయ్యాబ్ (బి) జడేజా 4బీ ఖుష్‌దిల్ (సి) విరాట్ (బి) హర్షిత్ 38బీ షహీన్ (ఎల్బీ) కుల్దీప్ 0బీ నసీమ్ (సి) విరాట్ (బి) కుల్దీప్ 14బీ రౌఫ్ (రనౌట్) 8బీ అబ్రార్ (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు: 17బీ మొత్తం: 49.4 ఓవర్లలో 241 ఆలౌట్. వికెట్ల పతనం: 1–41, 2–47, 3–151, 4–159, 5–165, 6–200, 7–200, 8–222, 9–241, 10–241. బౌలింగ్: షమి 8–0–43–0బీ హర్షిత్ 7.4–0–30–1బీ హార్దిక్ 8–0–31–2బీ అక్షర్ 10–0–49–1బీ కుల్దీప్ 9–0–40–3బీ జడేజా 7–0–40–1.

భారత్: రోహిత్ (బి) షహీన్ 20బీ గిల్ (బి) అబ్రార్ 46బీ విరాట్ (నాటౌట్) 100బీ శ్రేయాస్ (సి) ఇమామ్ (బి) ఖుష్‌దిల్ 56బీ హార్దిక్ (సి) రిజ్వాన్ (బి) షహీన్ 8బీ అక్షర్ (నాటౌట్) 3బీ ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 42.3 ఓవర్లలో 244/4. వికెట్ల పతనం: 1–31, 2–100, 3–214, 4–223. బౌలింగ్: షహీన్ 8–0–74–2బీ నసీమ్ 8–0–37–0బీ రౌఫ్ 7–0–52–0బీ అబ్రార్ 10–0–28–1బీ ఖుష్‌దిల్ 7.3–0–43–1బీ సల్మాన్ 2–0–10–0.

వన్డేల్లో అత్యధికంగా 158 క్యాచ్‌లు అందుకొన్న భారత ఆటగాడిగా కోహ్లీ. అజరుద్దీన్ 156 క్యాచ్‌ల రికార్డును విరాట్ అధిగమించాడు. ఓవరాల్‌గా మహేల జయవర్దనె (218 క్యాచ్‌లు), రికీ పాంటింగ్ (160) కోహ్లీ కంటే ముందున్నారు.

వన్డేల్లో వేగంగా 14 వేల పరుగుల మైలురాయిని చేరిన బ్యాటర్‌గా, ఓవరాల్‌గా మూడో ఆటగాడిగా కోహ్లీ (287 ఇన్నింగ్స్) రికార్డులకెక్కాడు. కాగా, 50 ఓవర్ల ఫార్మాట్‌లో సచిన్ టెండూల్కర్ (18,246 పరుగులు) 350 ఇన్నింగ్స్‌లో, శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర (14,243 పరుగుల) 378 ఇన్నింగ్స్‌లో 14 వేల పరుగులు చేశారు. ఐసీసీ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌పై ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోవడం కోహ్లీకిది ఐదోసారి. వన్డేల్లో వరుసగా 12సార్లు టాస్ నెగ్గని జట్టుగా భారత్ సరికొత్త రికార్డునెలకొల్పింది. చివరిసారిగా 2023 వరల్డ్‌కప్ సెమీసలో న్యూజిలాండ్‌పై టీమిండియా టాస్ గెలిచింది. 2011–13 మధ్య నెదర్లాండ్స్ వరుసగా 11సార్లు టాస్‌లు ఓడింది..

నరేష్ ముదిరాజ్

## రైతులను మోసం చేసిన నకిలీ మొక్కజొన్న విత్తనాల స్కాం

## దళారీలపై కఠిన చర్యల కోసం డిమాండ్

**తెలంగాణ రైతులు నకిలీ మొక్కజొన్న విత్తనాల స్కామ్ వల్ల తీవ్రంగా నష్టపోయారు. గోడవర్తి నరసింహమూర్తి, ముడుంబా శ్రీనివాస్ వంటి దళారీలు నకిలీ విత్తనాలను సరఫరా చేసి రైతులను మోసం చేశారని ఆరోపణలు ఉన్నాయి. రైతులు ఎన్నో ఆందోళనలు చేపట్టినప్పటికీ, వారి సమస్యలకు తగిన పరిష్కారం లభించడం లేదు. న్యాయ పోరాటంలో బీజేపీ లీగల్ సెల్ నాయకుల ప్రయత్నం**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24

ఈ భారీ మోసం వల్ల రైతులకు జరిగిన నష్టాన్ని గమనించి, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి , ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గిరిజన మంత్రుల దృష్టికి ఈ విషయాన్ని తెలియజేశారు. భద్రాచలం స్థానిక ఎమ్మెల్యేకు కూడా అన్ని ఆధారాలతో వాట్సాప్ ద్వారా సమాచారం పంపించారు.

స్థానిక ఎమ్మెల్యే నిశ్బంధత – రైతుల ఆగ్రహం

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించినప్పటికీ, భద్రాచలం ఎమ్మెల్యే, గిరిజనుడు అయినప్పటికీ, ఇప్పటి వరకు రైతుల తరపున ఒక్క మాట కూడా పలకకపోవడం రైతులలో ఆగ్రహం రేపుతోంది. నకిలీ విత్తనాల సరఫరా చేసిన దళారీలపై( పిడి )యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేసిన తర్వాతే అధికారులు విచారణ చేపట్టి, నకిలీ విత్తనాల మోసాన్ని బయటపెట్టారు.

దళారీలకు రక్షణ కల్పిస్తున్న అధికారులపై విమర్శలు

గోడవర్తి నరసింహమూర్తి, ముడుంబా శ్రీనివాస్‌లను పి.డి యాక్ట్ నుండి కాపాడేందుకు లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ విషయాన్ని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. దోషులను శిక్షించి, రైతులకు న్యాయం చేయాలని గిరిజన సంఘాలు, న్యాయవాదులు, రైతు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

రైతులకు న్యాయం కోసం ప్రధాన డిమాండ్లు

1. నకిలీ విత్తనాల సరఫరా చేసిన దళారీలపై యాక్ట్ కేసులు నమోదు చేయాలి.
2. రైతులకు నష్టపరిహారంగా ప్రతి ఒక్కరికీ ?1,50,000 చెల్లించాలి.
3. ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా రైతుల నష్టాన్ని వెంటనే భర్తీ చేయాలి.
4. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి

ఈ వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరగా స్పందించి, రైతుల న్యాయమైన



డిమాండ్లను నెరవేర్చాలి. నకిలీ విత్తనాల స్కామ్‌లో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిపై విచారణ జరిపి, బాధ్యులను శిక్షించాలి. రైతులను మోసం చేసే దళారీలకు ఇకపై తావు లేకుండా కఠిన చట్టాలు అమలు చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## ఆళ్లపల్లిలో ఇందిరమ్మ గృహ నమూనా నిర్మాణం

నివాస్ న్యూస్ ప్రతినిధి ఆళ్ళపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం ప్రవేశ పెట్టిన విషయం విదితమే. అందులో భాగంగా ఇటీవలే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఉత్తర్వుల మేరకు ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఇందిరమ్మ నమూనా గృహాన్ని సంబంధిత గుత్తేదారు నిర్మిస్తున్నారు. ఇంటి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మండల విద్యా వనరుల (ఎం.ఆర్.సి) కార్యాలయం పక్కన నిర్మిస్తున్న ఈ నమూనా గృహంలో ఒక హాలు, వంటగది, బెడ్ రూమ్, మరుగుదొడ్డి నిర్మాణం చేపడుతున్నారు. మండలంలోని ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు పథకంపై అవగహన కల్పించేందుకు నమూనా ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు ఆళ్ళపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వి.శిరీష తెలిపారు.

## ప్రజా ఉన్నతికి పార్టీ పురోగతికి అహర్నిశలు శ్రమించేలా

## వైయస్సార్సీపీ మున్సిపల్ విభాగం అధ్యక్షురాలు కొయ్య భారతి!







గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 24

జన హృదయ విజేత,మాట తప్పని మడమతిప్పని మహోన్నత వ్యక్తి,ఆడపడుచుల ఆత్మీయ సోదరులు,పేదప్రజల గుండెచప్పుడు,సుపరిపాలన దక్షులు,దైవాంశ సంభూతులు,వైయస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో మీ సంపూర్ణ సహాయ సహకారాలతో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైయస్సార్సీపీ)పురోగతికి,పేద బడుగు బలహీన అట్టడుగు మద్యతరగతి వర్గాల ప్రజల ఉన్నతికి అహర్నిశలు అనిర్వచనీయమైన రీతిలో విశేషమైన కృషిని చేయడం జరుగుతుందని"ఉక్కు వాడ గాజువాక నియోజకవర్గానికి వైయస్సార్సీపీ మున్సిపల్ విభాగం అధ్యక్షురాలిగా నియమితులైన గాజువాక పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ కొయ్య భారతి అన్నారు,గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)74వ వార్డులోనున్న ఉత్తరాంధ్ర రీజనల్ డిప్యూటీ కో–ఆర్డినేటర్,"లోకల్ హీరో"మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,జీవీఎంసీ 68వ వార్డులో నివసిస్తున్న వైయస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు,పార్టీ చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దిగ్గజం మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్,గాజువాక పురపాలక సంఘం ప్రప్రథమ అధ్యక్షులు,పెందుర్తి మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పల గురుమూర్తి రెడ్డి,తదితరులను వ్యక్తిగతంగా వారి వారి స్వగృహాలలో కలిసి తన నియామకానికి కారణభూతలైనందుకు దుశ్శాలువ జ్ఞాపిక పూలబొక్కేలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలను మున్సిపల్ విభాగం అధ్యక్షురాలు కొయ్య భారతి వినమ్ర పూర్వకంగా తెలియజేశారు,ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెంటమాంబ అమ్మవారి ఆలయం డైరెక్టర్ గొందేశి అప్పలరెడ్డి,కొయ్య అప్పలరెడ్డి,గొందేశి అమ్ములు రెడ్డి,వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.